APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 187 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 శుక్రవారం 28 ఆగస్టు 2026 వెల : 05/-

## పార్లమెంట్‌ను

# నవ్వులపాలు చేస్తున్నారు

## డీలిమిటేషన్, 'ఒకే దేశం-ఒకే ఎన్నికల'పై చిదంబరం ధ్వజం

- సరైన చర్చలు లేకుండానే పార్లమెంటులో బిల్లులు ఆమోదించుకున్నారన్న చిదంబరం
- ఎంపీగా ఉండటం కన్నా ఎమ్మెల్యేగా ఉండటమే మేలనిపిస్తోందని వ్యాఖ్య
- సామాజిక సేవ చేసే క్రైస్తవ, ముస్లిం సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారని మండిపాటు

ఆగష్టు 27 : పార్లమెంట్ పనితీరు, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు చిదంబరం తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వర్షాకాల సమావేశాల్లో సరైన చర్చలు లేకుండానే బిల్లులను ఆమోదించుకున్నారని ఆయన ఆరోపించారు. రోజురోజుకూ పార్లమెంట్‌ను గేలి చేస్తూ,

మిగతా 2లో...



## ప్రధాని మోదీకి లేఖ రాసిన

# విపక్ష నేత మల్లికార్జున ఖర్గే

ఆగష్టు 27 : పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేకపోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ



స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16, 2026న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.



## దేశంలో క్రీడలకు

# కొత్త దిశ

### చూపిన ఘనత ప్రధాని మోదీది

(మిగతా 2వ పేజీలో)

## జగన్ గతంలో

# ఆవు కథ చెప్పేవారు..

## ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు

- జగన్‌కు ఇప్పుడే ఎల్ నినో గుర్తొచ్చిందా? అంటూ మంత్రి పార్థసారథి ఫైర్
- బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో ఎందుకు పోరాడలేదని నిలదీత



2లో

ఆగష్టు 27 : గత రెండేళ్లుగా బెంగళూరులో సేద తీరిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అకస్మాత్తుగా ఇప్పుడు 'ఎల్ నినో' గుర్తుకు వచ్చిందా?" అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, శాసనసభకు వచ్చి చర్చించాలే గానీ, సొంత మీడియా ముందు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళగిరిలోని ఎన్టీఆర్

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్..

## శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

- రూ.18.55 కోట్ల వ్యయంతో 5.90 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణం
- అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం
- రిటైల్, హోల్ సేల్ స్టాళ్లు, కోల్డ్ స్టోరేజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్
- మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ నిర్మాణం



మంగళగిరి, ఆగష్టు 27 :మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక ముందడుగు వేశారు. మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ సమీపంలో రూ. 18.55 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక

(మిగతా 2వ పేజీలో)



# ప్రకృతి విపత్తు

## కంటే అతి పెద్ద విపత్తు గొడ్డలి పార్టీ

విశాఖపట్నం, ఆగష్టు 27 : ఈరోజు రాష్ట్రంలో వ్యవసాయం దెబ్బతినడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగనే కారణమని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఆ రోజు ప్రాజెక్టులు కొనసాగించి ఉంటే.. నేడు

మిగతా 2లో...

# మంగళగిరికి అమరావతి నుంచే తాగునీరు

అమరావతి, ఆగష్టు 27 : మంగళగిరికి రాజధాని అమరావతి నుంచి తాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకారించిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 65వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న వివిధ పరిపాలన అనుమతులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ఆ వివరాలను మంత్రి నారాయణ వివరించారు. 06.01.2026 ముందు వరకూ లోన్లు తీసుకున్న రెండో దశ భూసమీకరణ రైతులకు కూడా రుణ మాఫీ వర్తింప చేసేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని మంత్రి నారాయణ వివరించారు. రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్‌కు ఆమోదం



2లో

తెలిపినట్లు మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి చెప్పారు. మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఆమోద ముద్ర వేసినట్లు

# ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్

## చెప్పిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఆగష్టు 27 : ఆటో డ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరి క్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్-2026'ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ఏకంగా రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందు లు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా సంప్రదాయ ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరగనుంది. పెట్రోల్, డీజిల్ కోసం రోజూ అయ్యే ఖర్చుతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ వ్యయం తగ్గే అవకాశం ఉండటంతో ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుంది. రూ.200 కోట్ల నిధులతో 18,766 ఆటోలను ఎలక్ట్రిక్‌గా మార్చే ప్రక్రియను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ప్రకృతి విపత్తు కంటే అతి పెద్ద విపత్తు గొడ్డలి పార్టీ

ఎల్ నినో వచ్చినా సరే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేది కాదన్నారు. గురువారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తు కంటే అతి పెద్ద విపత్తు గొడ్డలి పార్టీ అని అభివర్ణించారు. ఎల్ నినో కంటే పెద్ద విపత్తు వైఎస్ జగన్ అన్నారు.తాము అధికారంలోకివచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టులు గాడిలో పెట్టామని తెలిపారు.ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్.. తన పాలనను గుర్తుపెట్టుకోకుండా మాట్లాడడం బాధగాఉందన్నారు. ఎల్ నినో పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. రైతుల పట్ల ప్రేమ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని వైసీపీ అధినేత జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. సభలో అన్నింటికీ సమాధానాలు చెబుతామని పేర్కొన్నారు. అసెంబ్లీకి వస్తే ఐదేళ్లలో చేసిన అన్యాయాలను నిలబెట్టి.. చెబుతామంటూ జగన్‌కు స్పష్టం చేశారు. క్రిమినల్ ముసుగులో ఓ రాజకీయ పార్టీ పెట్టడం వల్ల ఇలా ఉన్నాడని.. లేకుంటే ఎక్కడ ఉండే వాడో కూడా తెలియదని జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రెడ్ బుక్ ఇంప్లిమెంట్ చేస్తే.. ఎవరైనా ఉంటారా? అని వైసీపీ అధినేతను సూటిగా ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. తమ వద్ద కక్ష సాధింపులుఉండవని కుండబద్దలుకొట్టారు. వైసీపీ హయాంలో బలహీన వర్గాలపై దమనకాండకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన మాయ మాటలు బీసీలు నమ్మరని అన్నారు. బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్‌ని తగ్గించింది జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీడీపీలో బీసీలకు స్వేచ్ఛ ఉందని అన్నారు. కానీ వైసీపీలో బీసీలకు స్వేచ్ఛ ఉందా? అని వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం తాము బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని చూస్తే.. దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ జగన్‌పై అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను భయపెట్టి, ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఏకగ్రీవాలు అయితే సీట్లు ఇవ్వనంటూ భయపెడుతున్నారని ఆరోపించారు. తిరిగి ఎన్నికలు సాఫీగా జరిగితే తామే గెలుస్తామని వైఎస్ జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అచ్చెన్నాయుడు తెలిపారు. గొడ్డల పార్టీ అధినేత ప్రతి పది రోజులకు ఓ సారి ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాలు, అలవోకగా చెప్పేస్తున్నాడంటూ వ్యంగ్యంగా అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. అయినా దీనిని జగన్ ఆపడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కూటమి పార్టీపై బురద చల్లడం అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చెప్పే అబద్ధాలను ఎవరైనా నమ్ముతారేమోనని.. ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకే తాము ముందుకు వస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

# పార్లమెంట్‌ను నవ్వులపాలు చేస్తున్నారు: డీలిమిటేషన్, ‘ఒకే దేశం-ఒకే ఎన్నికల’పై చిదంబరం ధ్వజం

నవ్వులపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు అసెంబ్లీలో జరుగుతున్న చర్చలను చూస్తుంటే.. ఎంపీగా ఉండటం కన్నా ఎమ్మెల్యేగా ఉండటమే మేలనిపిస్తోందని వ్యాఖ్యానించారు. తమిళనాడు అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (FCRA) సవరణలను ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. సామాజిక సేవ చేసే క్రైస్తవ, ముస్లిం సంస్థలను లక్ష్యంగా చేసుకుని... వారి నిధులు, ఆస్తులను లాక్కునేందుకే ఈ చట్ట సవరణను తీసుకొస్తున్నారని విమర్శించారు.

ఒక ప్రభుత్వం ఈ రకంగా ప్రజల లేదా సంస్థల ఆస్తులను దోచుకోకూడదని, ఇది అత్యంత దారుణమైన చట్టాలలో ఒకటిగా నిలుస్తుందని మండిపడ్డారు. అలాగే జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అన్యాయమైన చర్యను దక్షిణాది రాష్ట్రాల పార్టీలతో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్ పార్టీలు కూడా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ‘ఒకే దేశం - ఒకే ఎన్నికలు’ ప్రతిపాదన భారత రాజ్యాంగ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని, ఇది ప్రస్తుతం ఉన్న ఎన్నికల విధానాన్ని పూర్తిగా చిన్నభిన్నం చేస్తుందని వ్యాఖ్యానించారు.

# జగన్ గతంలో ఆవు కథ చెప్పేవారు.. ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు

భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ.. బీసీలు, రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఆయన చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. జగన్ ఇదివరకు ఆవు కథ చెప్పేవారు, ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతు న్నారు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క కరవు నివారణ చర్య కూడా చేపట్టని బలహీన ముఖ్యమంత్రి జగన్ అని పార్థసారథి విమర్శించారు. “బెంగళూరులో ఉన్న జగన్‌కు ఎల్ నినో గురించి తెలియకపోవచ్చు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా గుర్తుకు వచ్చింది. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం ముందునుంచే చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను ప్రోత్సహిస్తున్నాం. వరి, మినుము, పత్తి వంటి పంటలకు తక్కువ ప్రీమియంతోనే బీమా చేయిస్తున్నాం” అని వివరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు చేసిన ద్రోహం, విధ్వంసం బయటపడుతుందనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని ఆరోపించారు.

### మండలిలో చర్చకు ఎందుకు రాలేదు?

రైతులపై అంత ప్రేమ ఉంటే, ఎల్ నినో అంశంపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలతో ఎందుకు చర్చకు పట్టుబట్టలేదని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. “విలువైన మండలి సమయాన్ని డిప్యూటీ ఛైర్మన్‌ను పొగడటానికే సరిపెట్టారు. నాలుగు గంటలపాటు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, డిప్యూటీ ఛైర్మన్‌ను పొగిడేందుకు సమయాన్ని వృథా చేశారు. పత్రికా ప్రకటనలతో సానుభూతి చూపిస్తే సమస్యలు పరిష్కారం కావు” అని స్పష్టం చేశారు.

### బీసీలను మోసగించిన వ్యక్తి జగన్

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లను హైకోర్టు వ్యతిరేకిస్తే, దానిపై సుప్రీంకోర్టుకు వెళ్లి జగన్ ఎందుకు పోరాడలేదని పార్థసారథి నిలదీశారు. “జగన్ నిర్వాకం వల్ల 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. 1995లోనే చంద్రబాబు ప్రత్యేక చట్టం చేసి బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించారు. నామినేటెడ్ కాంట్రాక్టుల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట తప్పిన వ్యక్తి జగన్. నేతి బీరకాయలో నెయ్యి ఎంత నిజమో, జగన్ మాటలు కూడా అంతే. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఒక్క బీసీకి అయినా వైస్ ఛాన్సలర్ పదవి ఇచ్చారా? అధికారంలో ఉన్నప్పుడుబీసీల భూములు కొట్టేశారు, వారిని నరికి చంపారు. ఇప్పుడు వారిపై ప్రేమ నటిస్తున్నారు” అని తీవ్రంగా విమర్శించారు.

### రాయలసీమకు చేసిందేమీ లేదు

రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ తన ఐదేళ్ల పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమేనని, కానీ కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ. 13,500 కోట్లు ఖర్చు చేసి, మరో రూ. 10,000 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. “సొంత జిల్లా కడపలో స్టీల్ ప్లాంట్‌కు రెండుసార్లు కొబ్బరికాయ కొట్టారు కానీ ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పోలవరం పనులను జగన్ అటకెక్కించారు. మేము అధికారంలోకి వచ్చాక పనులు పూర్తిచేసి సెప్టెంబర్ 3 నాటికి ఉత్తరాంధ్రకు నీళ్లు ఇస్తున్నాం” అని స్పష్టం చేశారు. మద్యం కేసులో అరెస్టులు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధిస్తోందని జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్.. శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

‘మోడరన్ రైతు బజార్’ నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. సుమారు 5.90 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించనున్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. స్థానిక ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శ్రీకారం చుట్టారు. మొత్తం 71,925 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో రిటైల్ మార్కెట్ విభాగంలో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల కోసం 54 స్టాళ్లను కేటాయి[illegible]ారు. అలాగే, హోల్ సేల్ మార్కెట్ విభాగంలో 23 దుకాణాలు, 18 అన్‌లోడింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

వీటితో పాటు కోల్డ్ స్టోరేజీ, కూరగాయలు ప్రక్షాళన కేంద్రాలు, క్యాంటీన్, వాహనాల పార్కింగ్ వంటి అత్యాధునిక సదుపాయాలను ఇక్కడ కల్పించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మార్కెట్ నమూనాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# గుడివాడలో నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని బీజేపీ వినతి





ఆగష్టు 27,గుడివాడ: ఏ.ఈ. నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటనకు కారణమని ఆరోపణలు ఎదుర్కొం టున్న సాదిక్ ఖాన్‌పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గుడివాడ పట్టణ బీజేపీ నాయకులు గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, కృష్ణా జిల్లా జనతా వారధి కన్వీనర్ గాజుల సిద్ధార్థ కుమార్ ఆదేశాల మేరకు ఈ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నూకరాజు కుమార్తె సౌజన్య ఆత్మహత్యకు ముందు రాసిన లేఖలో పేర్కొన్న అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఘటనకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై ఆధారాలు, చట్టపరమైన నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. అలాగే మహిళలను లక్ష్యంగా చేసుకుని జరిగే మోసాలు, వేధింపులు వంటి ఘటనలపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ సురే గాంధీ, ఒకటో పట్టణ అధ్యక్షులు కోనేటి వెంకటేష్, లింగం చిట్టిబాబు, కొత్త చలపతిరావు, మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, మేక శ్రీనివాసరావు, గుప్త తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడ రైల్వే స్టేషన్‌లో పోగొట్టుకున్న రూ.3.59 లక్షల విలువైన వస్తువులు అప్పగింత







ఆగష్టు 27,గుడివాడ: రైల్వే స్టేషన్‌లో ప్రయాణికురాలు పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు, నగదు, మొబైల్ ఫోన్‌తో కూడిన హ్యాండ్ బ్యాగ్‌ను ఆర్‌పీఎఫ్ సిబ్బంది చాకచక్యంగా గుర్తించి ఆమెకు సురక్షితంగా అప్పగించారు. మొత్తం రూ. 3.59 లక్షల విలువైన వస్తువులను తిరిగి అందజేయడంతో ప్రయాణికురాలు ఆర్‌పీఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణాజిల్లా గుడివాడ రైల్వే స్టేషన్‌లో ఆగస్టు 26న ఈ ఘటన చోటుచేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురానికి చెందిన 51 ఏళ్ల ఎస్. ధనలక్ష్మి కాకినాడ నుంచి చెంగల్పట్టు వెళ్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో గుడివాడకు చేరుకున్నారు. ప్లాట్‌ఫామ్ నంబర్-1పై తన నల్లరంగు హ్యాండ్ బ్యాగ్‌ను ఉంచి, అనంతరం గుడివాడ--మచిలీపట్నం మెము రైలును ఎక్కారు.కొద్దిసేపటి తర్వాత బ్యాగ్ ప్లాట్‌ఫామ్‌పైనే ఉండిపోయినట్లు గుర్తించిన ఆమె వెంటనే విధుల్లో ఉన్న ఆర్‌పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పి. వకలయ్యను సంప్రదించారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐపీఎఫ్ ఎస్.కె. అక్బర్ సీసీటీవీ ఫుటేజీని పరిశీలించడంతో పాటు బ్యాగ్‌లో ఉన్న మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు సేకరించారు. అనంతరం బ్యాగ్‌ను గుర్తించి ఆర్‌పీఎఫ్ అవుట్‌పోస్ట్‌కు తీసుకువచ్చి భద్రపరిచారు. ధనలక్ష్మి గుర్తింపు వివరాలను ధృవీకరించిన అనంతరం జీఆర్‌పీ సిబ్బంది సమక్షంలో బ్యాగ్‌ను ఆమెకు అప్పగించారు. బ్యాగ్‌లో రూ. 3.36 లక్షల విలువైన 24 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 13 వేల నగదు, రూ. 10 వేల విలువైన వివో మొబైల్ ఫోన్ ఉన్నట్లు తెలిపారు. మొత్తం విలువ సుమారు రూ. 3.59 లక్షలు. విలువైన వస్తువులను సురక్షితంగా గుర్తించి తిరిగి అందజేసిన గుడివాడ ఆర్‌పీఎఫ్ సిబ్బందికి ధనలక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మంగళగిరికి అమరావతి నుంచే తాగునీరు

తెలిపారు. ఎల్‌పీఎస్ రోడ్లను సీసీకి బదులు బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 29 గ్రామాల లే ఔట్ రోడ్లు బీటీగా మార్చేందుకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన వివరించారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా అంగీకారం తెలిపామని అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐవోసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ తెలిపారు.

# దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని మోదీది

న్యూఢిల్లీ, ఆగష్టు 27 : దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2014 తర్వాత క్రీడారంగంలో వ్యవస్థీకృత సంస్కరణలు జరిగాయని వివరించారు. ప్రతిభ గుర్తింపు, యాంటీ డోపింగ్ చట్టాలతో క్రీడలకు ఊతం లభించినట్లు అయిందన్నారు. గుంటూరులో రూ. 14 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. క్రీడా బడ్జెట్‌లో కేటాయింపులు రూ. 2 వేల నుంచి రూ. 4 వేల కోట్లకుపైగా పెంచినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ. 25 వేల కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. ఒలింపిక్ స్థాయి శిక్షణా కేంద్రాల ఏర్పాటే కేంద్ర ప్రభుత్వ విజన్‌కు నిదర్శనమని అన్నారు. 2030 కామన్వెల్త్, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా కేంద్రం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. యువతతో సంభాషణ ద్వారా వారి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత్ పతకాల పెరుగుదలకు యువతలో పెరిగిన ఆత్మవిశ్వాసమే కారణమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు.

# తెలుగంటే తేనె ఊట -- గిడుగు రామమూర్తి బాట



?అచ్చమైన స్వచ్ఛమైన తెలుగుదనం పొంగగా..
అమ్మ పాల తీపిదనం తేనెలూరు పాటలుగా మారగా...
సృష్టి లోన భాషలకే
అందమైన రూపమై..
అమృతమ్ము చిలికినట్టి అక్షరాల దీపమై,
?దేశభాషలందున మన తెలుగు లెస్స అనిపించి,
ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని పరాయి నోట మెప్పించి,
భావరసాల కావ్యాలై కవుల కంఠాన వెలిగింది
తరతరాల సంస్కృతికి తోరణమై నిలిచింది.
?అట్టి భాష పండితుల పీఠాలపై బందీ అయిన వేళ..
గ్రంథాల చీకటిలో నలిగెను సామాన్యుడి గొంతుకల,
నిఘంటువుల ప్రాంగణాల పండిత లోకం దాటి...
మాట్లాడే భాషను దింపిన మొనగాడు నిలిచె పోటి.
? గగనవీధుల్లో విహరిస్తున్న గ్రాంథికాన్ని
భూమార్గం పట్టించి.. భూకంపం సృష్టించి
జనం నోట వ్యవహారవు వెలుగులను నింపించి,
వ్యాకరణాల సంకెళ్లు
తెంచినట్టి ధీరుడు
తెలుగు ప్రజాభాషకు
తొలి ప్రాణమైన వీరుడు.
?గిడుగు పిడుగుయై సాగిన క్రాంతిమయ అడుగు
తెలుగుతల్లి నుదుటిపై వికసించిన పొద్దుపొడుపు!
ప్రతి పల్లె.. ప్రతి పట్టణం..
ప్రతి నగరం
జనం ప్రభంజనమై జాతరలే జరపగా
గిడుగు వారి నామం
ఎల్లెడలా పిడుగులై ప్రతిధ్వనించగా,
?ఆగష్టు ఇరవై తొమ్మిది మన భాషా పండుగై
తరతరాల భావితరాలకు దివ్యమైన మార్గమై,
తేనెలూరు మన తెలుగు వైభవాన్ని నేల నలు చెరగులా చాటుదాం...
గిడుగు అడుగుజాడల్లో మాతృభాషను కాపాడుదాం!
రచన కుర్రా ప్రసాద్ బాబు
అధ్యక్షులు, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి
ఒంగోలు.

# సి పి ఐ అధ్వర్యంలో చింతూరు ఐ.టి.డి.ఎ.ఎదుట ధర్నా







చింతూరు, ఆగష్టు 27, నేటి శుభోదయ ::: సి పి ఐ పార్టీ అధ్వర్యంలో గురువారం చింతూరులోని ఐటి డిఏ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఐటిడిఏపిఓకు మెమోరాండం సమర్పించారు. ఆ మెమోరాండంలో పోలవరం ప్రాజెక్టు పేరుతో విలీనం చేసుకున్న నాలుగు మండలాల అనేక సమస్యలు నెలకొన్నాయని, విలీన మండలం అని పేర్కొన్న యటపాక మండలంలో పరిహారం ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి కలగడం లేదని. కేంద్ర పెద్దలు మాత్రం ప్రాజెక్టు 45o కాంటూరు వరకు కట్టడానికి నిధులిస్తాం కాని పరిహారం 41o కాంటూరు వరకే ఇస్తానని పార్లమెంటులో చెప్పడం నిజంగా బాధాకరమని, అలాంటప్పుడు యటపాక మండలం పరిస్థితిఏంటని ప్రశ్నించారు, రెండు సంవత్సరాల క్రితం పంట నష్టం ముంపు భూములకు గ్రామసభలు పెట్టి నోటిఫికేషన్ ఇచ్చారు. కాని ఇంత వరకు పరిహారం ఇవ్వలేదు. నోటిఫికేషన్ ఇచ్చిన భూముల్లో మార్పులు చేయలేము అంటున్నారు. అందువలన మరణించిన రైతుల వారసులకు అన్నదాత సుఖీభవ రావడం లేదన్నారు. యూరియా ఇవ్వడం లేదని, ఎటపాక ముంపు రైతుల పరిస్థితి చావలేక బ్రతకలేక అన్నట్లుగా ఉందన్నారు. భద్రాచలం అనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు చాలా ఇబ్బందికర పరిస్థితిలో ఉండి తెలంగాణలో కలపమన్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని, లక్ష్మీపురం, కన్నాపురం, పాలమడుగు, పట్టుచీర తదితర సరిహద్దు గ్రామలో పోడు,భూములు తెలంగాణ లో ఉండటం వలన వారి పట్టాలు రాక ఇబ్బంది పడుతున్నార న్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలుఉన్నాయని. కావున ముంపు బాధితుల పరిహారం,ఇతర సమస్యలపై చింతూరులో ఐటీడీఏ ఆగస్టు 26న వెళ్లి మన సమస్యలు పరిష్కారించాలని చేపడుతున్నా ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. కూనవరం, వీఆరపురం, చింతూరు మండలాలలోని పట్టా భూములకు పరిహారం ఇచ్చిన గ్రామాలలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో ఇచ్చిన విధంగా అసైన్డ్, పోడు భూములకు కూడా పరిహారం ఇవ్వాలని. ఖాళీ చేయించే రోజు కటాఫ్ గా నిర్ణయించి 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారం ఇవ్వాలి.యటపాక మండలంలో నోటిఫికేషన్ ఇచ్చిన భూములకు మరణించిన రైతుల పట్టాలు మార్పు వీలు లేదంటూన్నారు. ఆన్లైన్ ద్వారా గతంలో వలె వారి వారసులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసి ఆ భూములకు యూరియా, డీఏపీ ఎరువులు ఇవ్వాలి. యటపాక మండలంలోని ముంపు భూములకు, గ్రామాలకు కాంటూర్ లెవల్ సంబంధం లేకుండా పరిహారం ఇవ్వాలి. ప్రాజెక్టులో నీరు 2027లో నిలువ చేస్తామంటున్నారు. అది ఎన్ని అడుగుల వరకు నిల్వ చేస్తారు . దాని వలన వర్షాకాలం గోదావరిలో ఎంత నీరు ఉంటుంది . వేసవి, శీతాకాలంలో ఎన్ని అడుగుల నీరు గోదావరిలో ఉంటుందో ప్రభుత్వం స్పష్టం చేయాలి. ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు యటపాక మండలం అచ్చుతాపురం వద్ద వాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల మరమ్మత్తులు చేపట్టాలని . పాస్ పుస్తకంలో ఉండి ఆన్లైన్లో 1బీ రాని రైతు భూములకు అన్నదాత సుఖీభవ రావడం లేదని అలాంటి వారిని అన్నదానత సుఖీభవ వర్తింపజేయాలని గుండాల నుంచి కూనవరం వరకు వరదల వలన రోడ్డు అధ్వానంగా తయారైందని . కొత్త నిర్మాణం చేయాలని . డ్వాక్రా గ్రూప్ లలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మహిళలను 60సంవత్సరాలు నిండగానే బ్యాంకులు డ్వాక్రా ఋణం ఇవ్వడం లేదని రాజకీయాలలో 80 సంవత్సరాలు వచ్చినా ప్రజాప్రతినిధులు గా ఉండే అర్హత ఉన్నప్పుడు 60 సంవత్సరం వచ్చిన మహిళలను వృద్ధులు అని ఋణం ఇవ్వకపోవడం సరైన విధానం కాదని . 75 సంవత్సరాలు వచ్చే వరకు డ్వాక్రా మహిళలకు అన్ని బ్యాంకులు రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎటపాక సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, కూనవరం మండల కార్యదర్శి లంబూ శ్రీనివాసరావు, విఆర్ పురం మండల కర్నాటి ఏసు,ఈ నాలుగు మండలాలు గిరిజన, గిరిజనేతర నిరుపేదలందరికీ పక్కా గృహాలు ఇచ్చిన విధంగా ప్రస్తుతం కూడా ఇవ్వాలని . అర్హులైన వారికి వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు ఇవ్వాలి. ఈ రెండున్నరేళ్లలో మరణించిన అర్హులైన వారిని ఎన్టీఆర్ బీమా కింద రూ. 2 లక్షలు ఇవ్వాలని . ముంపు మండలాల్లోని రైతులకు రూ. 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని . పోలవరం బ్యాక్ వాటర్ వలన అనేక ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను ఖాళీ చేయించి 45o వరకు ముంపులోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు రూ. 10 వేలు ఇవ్వాలని . ప్రభుత్వం ఇచ్చిన హామీలో 18-60 సంవత్సరాలు లోపు మహిళలకు రూ. 1500 ఇస్తామన్న పథకం ఇంత వరకు అమలు కాలేదన్నారు . 26ఇ1500 =39,000 రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు . నిరుద్యోగులకు ఇస్తానన్న రూ. 3 వేలు నిరుద్యోగ భృతి అందజేయాలన్నారు . యటపాక మండలం అచ్చుతాపురం వద్ద వాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల మరమ్మత్తులు చేపట్టాలని . పాస్ పుస్తకంలో ఉండి ఆన్లైన్లో 1బీ రాని రైతు భూములకు అన్నదాత సుఖీభవ రావడం లేదని అలాంటి వారిని అన్నదానత సుఖీభవ వర్తింపజేయాలని గుండాల నుంచి కూనవరం వరకు వరదల వలన రోడ్డు అధ్వానంగా తయారైందని . కొత్త నిర్మాణం చేయాలని . డ్వాక్రా గ్రూప్ లలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మహిళలను 60సంవత్సరాలు నిండగానే బ్యాంకులు డ్వాక్రా ఋణం ఇవ్వడం లేదని రాజకీయాలలో 80 సంవత్సరాలు వచ్చినా ప్రజాప్రతినిధులు గా ఉండే అర్హత ఉన్నప్పుడు 60 సంవత్సరం వచ్చిన మహిళలను వృద్ధులు అని ఋణం ఇవ్వకపోవడం సరైన విధానం కాదని . 75 సంవత్సరాలు వచ్చే వరకు అలాంటప్పుడు యటపాక గుండాల నుంచి కూనవరం వరకు వరదల వలన రోడ్డు అధ్వానంగా తయారైందని . కొత్త నిర్మాణం చేయాలని మండలం పరిస్థితిఏంటని ప్రశ్నించారు, రెండు సంవత్సరాల క్రితం పంట నష్టం ముంపు భూములకు గ్రామసభలు పెట్టి నోటిఫికేషన్ ఇచ్చారు. కాని ఇంత వరకు పరిహారం ఇవ్వలేదు. నోటిఫికేషన్ ఇచ్చినడ్వాక్రా మహిళలకు అన్ని బ్యాంకులు రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎటపాక సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, కూనవరం మండల కార్యదర్శి లంబూ శ్రీనివాసరావు, విఆర్ పురం మండల కర్నాటి ఏసు, డివిజన్ కార్యవర్గ సభ్యులు జుత్తుక సూర్యచంద్రరావు , చింతూరు సీపీఐ మండల కార్యదర్శి. తుర్రం మురళి, నాయకులు ఎస్కే రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలచెరువులో ఘనంగా ఉచిత కంటి మెగా వైద్య శిబిరం






యాడికి ఆగస్టు 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి మొత్తం 70 మంది బాధితులు హాజరై కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 35 మందిని ఉచిత ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను ఉచిత బస్సు సౌకర్యం ద్వారా ఆసుపత్రికి తరలించి, శస్త్రచికిత్సలు పూర్తయిన తర్వాత తిరిగి వారి స్వగ్రామాలకు సురక్షితంగా చేర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చూపు మందగించిన వారు, కంటిలో పొరలు మరియు శుక్లాల సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి విచ్చేసిన రోగులకు మరియు వారి సహాయకులకు లయన్స్ క్లబ్ సభ్యులు అల్లా బకాష్ సొంత ఖర్చులతో ఉచిత భోజన వసతి కల్పించారు. శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ రామకృష్ణ, ప్రతినిధులు చల్లా సూర్యనారాయణ, రవి కుమార్ రెడ్డి, ఇస్మాయిల్, మురళీకృష్ణ, అల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# టైక్వాండో విజేతలను అభినందించిన బల్లా పల్లవి



అనంతపురం బ్యూరో ఆగస్టు 27 నేటి శుభోదయ హైదరాబాద్లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ప్రపంచ ఓపెన్ ఛాంపియన్‌షిప్ టైక్వాండో పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించిన అనంతపురం చిన్నారులను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఘనంగా సత్కరించారు. 12 దేశాలు, 22 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో మన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచి అనంతపురం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను శాలువా కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సత్కరించడంతో పాటు, ?10,000 నగదు ను చైర్ పర్సన్ బల్లా పల్లవి అందించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అనంతపురం జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చిత్తడి నేలల నిబంధనలతో ఆక్వా,వ్యవసాయ రంగాలకు తీవ్ర నష్టం

**--- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్ ఆందోళన**







కలిదిండి, ఆగస్టు 27, నేటి శుభోదయ ::: చిత్తడి నేలల పరిరక్షణ పేరుతో విధిస్తున్న నిబంధనలు ఆక్వా, వ్యవసాయ రంగాలకు, రైతాంగానికి తీవ్ర నష్టమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కలిదిండిలోని సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ ప్రాంతీయ కమిటీ సమావేశం వీరవల్లి భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2002లో కొల్లేరు ప్రాంతంలోని 10వ కాంటూర్ వరకు ఉన్న 2 లక్షల25 వేల ఎకరాలను రామ్‌సార్ లో చిత్తడి నేలల జాబితాలో చేర్చినప్పటికీ, అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి అధికారిక నోటిఫికేషన్ లేదా మార్గదర్శకాలు విడుదల చేయలేదన్నారు. కొల్లేరు అభయారణ్యం 5వ కాంటూర్ పైన ఉన్న 10వ కాంటూర్ వరకు గల సుమారు లక్ష 50వేల ఎకరాలు పూర్తిగా రైతుల వరి పొలాలు, అక్వా చెరువులు, గ్రామాలు మరియు ఏలూరు పట్టణంతో సహా అభివృద్ధి చెందిన ప్రాంతాలు చిత్తడి నేలల పరిధిలోకి రావడం వలన నిబంధనలతో ఆయా ప్రాంత రైతులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని ప్రజలు, రైతులు ఆర్థికంగా దెబ్బతిని, ఉపాధి కోల్పోయి వలసలు పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు వాస్తవ విషయాలు చెప్పి ఎకో సెన్సిటివ్ జోన్, చిత్తడి నేలల పరిరక్షణ నిబంధనల నుండి రైతులను ప్రజలను కాపాడాలని కోరారు. ఉపాధి పనులు కల్పించాలి సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శేషపు మహంకాళి రావు మాట్లాడుతూ ఉపాధి లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలో అనేక గ్రామాలలో తాగడానికి సరియైన మంచినీళ్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి వాడకం నీరు కూడా అందుబాటులో లేదన్నారు. మంచినీటి కొరతను వెంటనే తీర్చాలని కోరారు. డ్రైనేజీలను వెంటనే బాగు చేయాలని కోరారు. అన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు సిహెచ్. శ్రీకాంత్, సిహెచ్.మాధవ, కుడిపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజల దాహార్తిని తీర్చండి.



అనంతపురం, బ్యూరో ఆగస్టు 27: నేటి శుభోదయ పుట్టపర్తి నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. త్రాగునీటి అవసరాల కోసం రూ.4 కోట్ల 12 లక్షల నిధులను జిల్లా పరిషత్ ద్వారా మంజూరు చేసి సహాయ సహకారాలు అందించాలని జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి నీ ప్రత్యేకంగా కోరారు.అనంతపురం జిల్లా పరిషత్ హాల్‌లో గురువారం జరిగిన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వేసవితో పాటు పలు ప్రాంతాల్లో భూగర్భ జలాల లభ్యత తగ్గడం, బోర్లు ఎండిపోవడం వంటి కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా బోర్ల ఏర్పాటు, నీటి సరఫరా, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు జెడ్పీ నిధులను అందించాలని కోరారు.ప్రజల త్రాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం, స్థానిక సంస్థల సహకారంతో నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

# టైక్వాండో విజేతలను అభినందించిన బల్లా పల్లవి

**చిన్నారులకు 10 వేల నగదు అందజేత**

అనంతపురం బ్యూరో ఆగస్టు 27 నేటి శుభోదయ హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ప్రపంచ ఓపెన్ ఛాంపియన్‌షిప్ టైక్వాండో పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించిన అనంతపురం చిన్నారులను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఘనంగా సత్కరించారు. 12 దేశాలు, 22 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో మన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచి అనంతపురం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను శాలువా




కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సత్కరించడంతో పాటు, ?10,000 నగదు ను చైర్ పర్సన్ బల్లా పల్లవి అందించడం జరిగింది.




భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అనంతపురం జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చంద్రబాబుతోనే సీమ సస్య శ్యామలం

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - 2 ఏళ్లలో రాయలసీమకు హంద్రీ-నీవా ద్వారా 50 టీఎంసీలు తరలించాం**

**-19 నియోజక వర్గాల్లో 420కు పైగా చెరువులు నింపాం-గతంలో పులివెందులకు సాగునీరిచ్చిన చంద్రబాబు**

**--త్వరలో 24 గంటలూ తాగునీరు కూడా ఇవ్వబోతున్నదీ ఆయనే...- సీమను అభివృద్ధి చేస్తున్నది చంద్రబాబే అని ఒప్పుకున్న వైసీపీ నాయకుడు విశ్వేశ్వరరెడ్డి**

**- 5 ఏళ్లలో రాయలసీమకు జగన్ చేసింది శూన్యం- సీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు - సీమ సాగునీటి ప్రాజెక్టులసై బహిరంగ చర్చ రెడీ...: మంత్రి సవిత**



అనంత పురం బ్యూరో ఆగస్టు 27 నేటి శుభోదయ రాయలసీమను సీఎం చంద్రబాబునాయుడు సస్యశ్యామలం చేస్తున్నారని, ఆయన హయాంలోనే సీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి భారీ ఎత్తున నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రెండేళ్లలో హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు 50 టీఎంసీల కృష్ణా జలాలను తరలించామన్నారు. వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు రూ.2,011 కోట్లే ఖర్చు చేశారని, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.12,500 వెచ్చించిందని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల గురించి వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆనాడే జగన్ ను వైసీపీ నేతలు ఎందుకు నిలదీయలేదని మంత్రి సవిత ప్రశ్నించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగు గంట, హంద్రీ-నీవా, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యూలేటర్ వంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. 2014-19 మధ్య రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు వెచ్చించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.6,600 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారన్నారు. ఈ రెండేళ్ల కాలంలో హంద్రీ - నీవా ద్వారా రాయలసీమకు 52 టీఎంసీల నీటిని తీసుకొచ్చామన్నారు. 19 నియోజక వర్గాల్లో ఉన్న 420 చెరువులను నీటితో నింపామన్నారు.

తుంగభద్ర (టీబీ) డ్యామ్ ఆధునీకీకరణ, క్రస్ట్ గేట్ల మార్పిడికి రూ.35 కోట్లు వెచ్చించామన్నారు. రూ.750 కోట్ల వ్యయంతో హంద్రీ-నీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు పనులకు ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా శ్రీకారం చుట్టామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి సవిత తెలిపారు. పులివెందులకు సాగు,తాగునీరిస్తున్న చంద్రబాబులికూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ సాగు, తాగునీరందించడానికి తీవ్రంగా కృషి చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా పులివెందుల నియోజక వర్గానికి 2014-19 మధ్య సీఎం చంద్రబాబునాయుడు సాగునీరందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, పులివెందులకుపులివెందులకు సాగు, తాగు నీరు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత వెల్లడించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. తన స్వార్థ రాజకీయాల గురించి తప్ప, సీమ అభివృద్ధి గురించి జగన్ ఏనాడూ తాగు నీరందించడానికి రూ.480 కోట్ల జలజీవన్ మిషన్ నిధులతో మెగా వాటర్ గ్రిడ్ నిర్మాణం చేపట్టామన్నారు.

వచ్చే నెలలో ఈ నిర్మాణం పూర్తి కానుందన్నారు. ఈ వాటర్ గ్రిడ్ నిర్మాణంతో 24 గంటలూ పులివెందులకు తాగునీరు అందుతుందని తెలిపారు. పులివెందులకు సాగు, తాగు నీరు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత వెల్లడించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. తన స్వార్థ రాజకీయాల గురించి తప్ప, సీమ అభివృద్ధి గురించి జగన్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్య రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు వెచ్చించారన్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం రూ.2,011 కోట్లే ఖర్చు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.6,600 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామన్నారు. ఇదే విషయం వైసీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సైతం ఆ పార్టీ నాయకులకు వెల్లడించారన్నారు. రాయలసీమ అభివృద్ధి గురించి జగన్ ఏనాడూ దృష్టి సారించలేదని ఆయన అన్నారన్నారు. నిర్లక్ష్యం గురించి బహిరంగ చర్చ రెడీ... ఎల్ నినో సహా వైసీపీ లేవనెత్తిన సమస్యలపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని జగన్ ను ఆహ్వానించినా ముఖం చాటేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కావాల్సినంత సమయం మైక్ ఇస్తామని, వైసీపీ హయాంలో లాగా అగౌరపరచమని చెప్పినా అసెంబ్లీకి జగన్ రాలేదన్నారు. ఇప్పుడు ఎక్కడో కూర్చొని అబద్ధాలు మాట్లాడడం జగన్ కే చెల్లిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులను స్పష్టం చేస్తున్నానని, రాయలసీమ ప్రాజెక్టులపై బహిరంగ చర్చకైనా సిద్ధంగా ఉన్నామని మంత్రి సవిత సవాల్ చేశారు.

# రైతుల భూ సమస్యలపై ప్రత్యేక గ్రామ సభ

**-22 ఏ భూముల సమస్యలకు 40 రోజుల్లో శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి-కృష్ణాపురం పంచాయతీలో 22 ఏ,చుక్కల భూముల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి-రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఆర్డీఓ సువర్ణ**





అనంత పురం ఆగస్టు 27 నేటి శుభోదయ

రైతుల భూ సమస్యలను తక్షణవే పరిష్కరించేందుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక గ్రామ సభకు శ్రీకారం చుట్టారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం పంచాయతీలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణాపురం పంచాయతీలో 4వేల ఎకరాలకు పైగా భూవిస్తీర్ణం ఉందని ఇందులో 1157 ఎకరాలు 22 ఏ కింద, 1000 ఎకరాలు చుక్కల భూముల కింద ఉన్నాయని ఆ గ్రామస్తులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు . ఆ మేరకు గురువారం కృష్ణాపురం గ్రామంలో భూ సమస్యలపై మండల తహసీల్దార్ బాలాంజనేయులు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి రైతుల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్డీవో సువర్ణ లు పలువురు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇదే సమస్యతో బాధపడుతున్న కృష్ణాపురానికి చెందిన వెంకటరమణకు సంబంధించిన 22 ఏ భూమి సమస్య 15 ఏళ్లుగా పరిష్కారం కాకపోవడంతో, అధికారులతో మాట్లాడి గ్రామ సభలోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించారు. దీంతో వెంకటరమణ ఎమ్మెల్యేకు ,మాజీ మంత్రి కి ,రెవిన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణాపురం పంచాయతీ పరిధిలో సుమారు 1,157 ఎకరాల 22 ఏ భూములకు 40 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలో 22 ఏ చుక్కల భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులందరికీ శాశ్వత విముక్తి కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు నీరు.. నిరుద్యోగులకు ఉపాధి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో రైతులకు సాగునీరు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ముఖ్యమైనవని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులు, రెండు రిజర్వాయర్లను నీటితో నింపడం తన ప్రధాన లక్ష్యమన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే నాలుగు సార్లు మారాల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు తీసుకువచ్చామని, కృష్ణాపురం పంచాయతీలోని ఎగువ, దిగువ చెరువులకు కూడా నీరు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. పుట్టపర్తికి భారీ పరిశ్రమలు.. వేలాది ఉద్యోగాలు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గానికి భారీ పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులతో 680 ఎకరాల్లో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు కావడం నియోజకవర్గానికి గొప్ప వరమన్నారు. అలాగే ఆమడగూరు మండలంలో సుమారు రూ. 51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు కానుండటంతో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, అర్హత ఉన్న ప్రతి సమస్యను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తహసీల్దార్ బాల ఆంజనేయులు విఆర్ఓ పెద్దన్న , స్థానిక ప్రజాప్రతినిధులు సొసైటీ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు ,టీడీపీ నాయకులు మండల కన్వీనర్ మల్లి రెడ్డి, గంగాధర్, రామ్మోహన్ ,కృష్ణాపురం పంచాయతీ రైతులు ,కూటమి నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమం 100 శాతం పూర్తి చేసిన క్లస్టర్ 4 ఇన్‌చార్జ్‌లకు ఘన సన్మానం..!!

**- 4 వ, ,క్లస్టర్ ఇంచార్జి, టిడిపి సీనియర్ నాయకుడు అడపా వీరబాబు, ఆయన టీమ్ కు ఘన సత్కారం..!! - 5400 గృహాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 100 శాతం పూర్తి చేసిన అడపా వీరబాబుకు అభినందనలు..!-- రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి**





కోరుకొండ, ఆగస్టు 27, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా కోరుకొండ మండలం క్లస్టర్--4 పరిధిలో 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసిన క్లస్టర్ బూత్ ఇన్‌చార్జ్‌లను ఘనంగా సన్మానించారు. తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యం, క్లస్టర్ 4 ఇంచార్జ్ అడపా వీరబాబు సారధ్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెండేళ్ల నమ్మకం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం రాజానగరం నియోజకవర్గంలో క్లస్టర్ 4 మొదటిగా 100 శాతం పూర్తి చేయుట జరిగింది కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన క్లస్టర్ బూత్ ఇన్‌చార్జ్‌లతో పాటు వారికి సహకరించిన గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలను బొడ్డు వెంకటరమణ చౌదరి శాలువాలతో సత్కరించి అభినందించారు. క్లస్టర్ ఇంచార్జ్ అడపా వీరబాబు చేసిన కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. అదేవిధంగా మిగిలిన క్లస్టర్లలో కూడా ప్రతి ఒక్కరు కృషిచేసి జిల్లాలోనే పార్టీని ముందంజలో నిలపాలని వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తల కృషి ఎంతో కీలకమని బొడ్డు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా మరింత చేరువగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగ కేశవరావు, మల్ల అవతారం, బోలెద్దూపాలెం వెంకట రత్నం, గంగిశెట్టి చంటిబాబు, తెలగంశెట్టి శ్రీనివాస్, బుద్ధ బాపూజీ, మద్దాల రమణ, మాత సీతారాముడు, కందుల బాబు రాయుడు, దాడి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బూత్ ఇన్‌చార్జ్‌లు,శ్రీనివాస్, మద్దాల కృష్ణ, బండి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగ కేశవరావు, మలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి..,!!

**- పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, సెంట్రల్ కమిటీ అభ్యర్థులను ఖరారు చేస్తారు - ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

కోరుకొండ, ఆగస్టు 26 (నేటి శుభోదయ)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పిలుపునిచ్చారు. కోరుకొండ మండలం జంభూపట్నం గ్రామంలోని రాజా ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రానున్న రెండు, మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా జనసేన అభ్యర్థులు విజయం సాధించగా, మరికొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన వారు కూడా ఉన్నారని తెలిపారు. కోరుకొండ మండలంలోనూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులుగా పలువురు జనసైనికులు పోటీ చేసి పార్టీ కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వివరాలను సేకరించి జాబితా రూపొందించి పార్టీకి పంపించాలని నాయకులకు సూచించారు. పార్టీ కోసం గతంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గతంలో పార్టీ కోసం పనిచేసిన వారందరినీ కలుపుకొని ముందుకు సాగాలని,పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల తేదీల విషయంలో ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించే షెడ్యూల్‌ను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని, ఇతర మార్గాల్లో వచ్చే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య జనసేన పార్టీ తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన జనసైనికులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. పార్టీకి పెద్దగా రాజకీయ బలం లేని సమయంలోనూ గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా జనసేన సిద్ధాంతాలను, పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోటీ చేసిన వారి సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. గత ఎన్నికల్లో కొన్ని ప్రాంతాల్లో జనసేన అభ్యర్థులు విజయం సాధించగా, మరికొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన వారు కూడా ఉన్నారని తెలిపారు. కోరుకొండ మండలంలోనూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులుగా పలువురు జనసైనికులు పోటీ చేసి పార్టీ కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వివరాలను సేకరించి జాబితా రూపొందించి పార్టీకి పంపించాలని నాయకులకు సూచించారు. పార్టీ కోసం గతంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గతంలో పార్టీ కోసం పనిచేసిన వారందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, జనసేన అభ్యర్థులు విజయం సాధించగా, మరికొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన వారు కూడా ఉన్నారని తెలిపారు. కోరుకొండ మండలంలోనూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులుగా పలువురు జనసైనికులు పోటీ చేసి పార్టీ కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వివరాలను సేకరించి జాబితా రూపొందించి పార్టీకి పంపించాలని నాయకులకు సూచించారు. పార్టీ కోసం గతంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గతంలో పార్టీ కోసం పనిచేసిన వారందరినీ కలుపుకొని ముందుకు సాగాలని,జనసేన విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పిలుపునిచ్చారు. కూటమి పార్టీలతో సమైక్యంగా కలిసి ముందుకు సాగాలని మంచి విజయసాలను సాధించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు.



# ఇందుకూరు 1 లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



నేటి శుభోదయం దేవీపట్నం ప్రతినిధి దేవీపట్నం మండలంలోని ఇందుకూరు 1 పునరావాస కాలనీ లో దేవీపట్నం మాజీ సర్పంచ్, యూనిట్ ఇంచార్జి కె రాజామణి ఆధ్వర్యంలో ఇంటింటి కి తెలుగుదేశం కార్యక్రమం గురువారం నాడు జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ క్యాడర్ కార్యకర్తలు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమం ను తల పెట్టారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో రాజామణి చురుగ్గా పాల్గొంటుందని ఇటీవల రంపచోడవరం పర్యటన కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంచిన విషయం తెలిందే. గత ఎన్నికల్లో 14పంచాయతీ ల్లో వైఎస్సార్ పార్టీ అధికారం లో హవా కొనసాగుతున్న హయాంలో ఎదురెల్లి టీడీపీ సర్పంచ్ గా గెలిచిన ఘనత రాజామణికి ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా పార్టీ ని గెలిపించాలనే కృతనిశ్చయం తో ఉన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ క్యాడర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమం, రైతు సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**- "రెండేళ్ల కూటమి ప్రభుత్వం, అభివృద్ధి, సంక్షేమం" సభకు హాజరు - జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ**

ఏలూరు, ఆగస్టు 27, నేటి శుభోదయ బీసీ సంక్షేమం, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం జంగారెడ్డిగూడెంలో పర్యటించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముందుగా శ్రీనివాసపురం సొసైటీ గోడౌన్ భవనాన్ని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులతో కలిసి ప్రారంభించారు. అనంతరం "రెండేళ్ల కూటమి ప్రభుత్వం – అభివృద్ధి, సంక్షేమం", స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ల పై నిర్వహించిన సభలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం బీసీలకు చేసిన అన్యాయాన్ని సరిదిద్దుతూ, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థలలో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని అందరికీ తెలిసిన విషయమేనన్నారు. పరిశ్రమలు తీసుకువచ్చి, రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచుతూ, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగుతోందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఎంత ఎక్కువ కాలం అధికారంలో కొనసాగిస్తే అంత ఎక్కువగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పామాయిల్ పంటపై దృష్టి పెట్టండి ?జంగారెడ్డిగూడెం పట్టణంలోని పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ అక్కడి రైతులతో మాట్లాడారు. అనంతరం అక్కడ జరిగిన సభలో మాట్లాడిన ఎంపి రైతుల సమస్యలు పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. అంతర్జాతీయ పరిమాణాల వల్ల ఈ ఏడాది పొగాకు కొనుగోళ్లు మందగించి ధర తగ్గినన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నానన్నారు. రెండు నెలల కిందటితో పోల్చితే ఇప్పుడు పొగాకు ధర పెరిగి కేజీ 293కి చేరిందని, కొద్ది రోజుల్లో మరికొంత పెరుగుతుందని, ఇందుకోసం పొగాకు



బోర్డుతో, కంపెనీల ప్రతినిధులతో తాను మాట్లాడుతున్నానని ఎంపీ తెలిపారు. అంతేగాకుండా, పొగాకు రైతులకు రూ.50,000 వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించేందుకు పొగాకు బోర్డును ఒప్పించామని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కిలోకు రూ.10 అదనంగా చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులకు ఈ సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడుతున్నప్పటికీ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పొగాకు రైతుల సమస్యలపై తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పలుమార్లు కేంద్ర వాణిజ్య మంత్రితో, పొగాకు బోర్డు చైర్మన్, సభ్యులతో చర్చించామన్నారు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు ఇప్పటికి గోడౌన్లలో ఉన్నప్పటికీ, ఈ ఏడాది కూడా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామని, అయితే రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ వంటపై దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఆయిల్ పామ్ టన్నుకు 23 వేల వరకూ వస్తోందని, భవిష్యత్తులో ఇది 40 వేల వరకూ చేరే అవకాశం ఉందన్నారు. విమాన ఇంధనంలో పామాయిల్ కలిపి వాడే పరీక్షలు విజయవంతం అవ్వడంతో భవిష్యత్తులో పామాయిల్ పండించే రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని ఎంపీ వివరించారు. ??రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక



చర్యలు తీసుకుంటుంటే, ప్రతిపక్ష పార్టీ రైతుల సమస్యలను రాజకీయం చేయడం పట్ల ఎంపీ వికారం వ్యక్తం చేశారు. రైతులు సంతోషంగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ స్పష్టం చేశారు. ?నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు కోసం భూసేకరణ చేయాల్సిఉందని 80 శాతం పైగా రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చినా, కొంతమంది వ్యతిరేకించడంతో ప్రాజెక్టు ఆపడం జరిగిందన్నారు. అందరు రైతులు, ప్రజలు అంగీకరిస్తేనే నేవీ డిపో ప్రాజెక్టు పై ముందుకు వెళతామని, ఏ ఒక్కరికీ అన్యాయం చేయటం తమ ఉద్దేశం కాదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ?చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో గురువారం సుడిగాలి పర్యటన చేసిన ఎంపీ పలు ప్రారంభోత్సవాలు, శుభకార్యాలకు హాజరయ్యారు. ఎంపీతో పాటు కార్యక్రమాల్లో పాల్గొనాల్సినహా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అత్యవసర పని నిమిత్తం కార్యక్రమాల మధ్యలోనే అమరావతి బయలుదేరి వెళ్లగా, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షుడు బంద్రెడ్డి కిషోర్, మండల అధ్యక్షుడు మాధవరావు, జడ్పీటీసీ సభ్యులు పొల్నాటి బాబ్జీ, పార్టీ నేతలు దాసరి శేషు,హా దాకరపు కృష్ణ, ముస్తఫా, పరిమి రాంబాబు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# చింతలపూడిలో హార్టికల్చర్ ఎడి ఆఫీస్ ఏర్పాటు చేయాలి

**--- వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శిని కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**



ఏలూరు, ఆగస్టు 27, నేటి శుభోదయ ::: జిల్లాలో హార్టికల్చర్ పంటలు అధికంగా సాగు చేయబడుతున్న చింతలపూడి నియోజకవర్గంలో హార్టికల్చర్ సహాయ సంచాలకులు కార్యాలయం ఏర్పాటు చేసి అవకాశం కలుగుతుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ను సచివాలయంలో కలసి వివరించారు. కో కో వాపంటలో దేశంలోని తొలి అవకాశం కలుగుతుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ను సచివాలయంలో కలసి వివరించారు. కో కో వాపంటలో దేశంలోని తొలి స్థానంలో ఉన్న చింతలపూడిలో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడానికి మరిన్ని నూతన వంగడాలు ప్రవేశపెట్టి అధిక ఓ దిగుబడులు సాధించడానికి ఎంత దోహదపడగలదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. అవకాశం కలుగుతుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ను సచివాలయంలో కలసి వివరించారు. కో కో వాపంటలో దేశంలోని తొలి స్థానంలో ఉన్న చింతలపూడిలో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడానికి మరిన్ని నూతన వంగడాలు ప్రవేశపెట్టి అధిక ఓ దిగుబడులు సాధించడానికి ఎంత దోహదపడగలదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. స్థానంలో ఉన్న చింతలపూడిలో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడానికి మరిన్ని నూతన వంగడాలు ప్రవేశపెట్టి అధిక ఓ దిగుబడులు సాధించడానికి ఎంత దోహదపడగలదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా మరింత అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం కలుగుతుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ను సచివాలయంలో కలసి వివరించారు. కో కో వాపంటలో దేశంలోని తొలి స్థానంలో ఉన్న చింతలపూడిలో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడానికి మరిన్ని నూతన వంగడాలు ప్రవేశపెట్టి అధిక ఓ దిగుబడులు సాధించడానికి ఎంత దోహదపడగలదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. అవకాశం కలుగుతుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ను సచివాలయంలో కలసి వివరించారు. కో కో వాపంటలో దేశంలోని తొలి స్థానంలో ఉన్న చింతలపూడిలో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడానికి మరిన్ని నూతన వంగడాలు ప్రవేశపెట్టి అధిక ఓ దిగుబడులు సాధించడానికి ఎంత దోహదపడగలదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. అందుకు అవసరమైన చర్యలు చేపడతామని వ్యవసాయ శాఖ కార్యదర్శి అవకాశం కలుగుతుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ను సచివాలయంలో కలసి వివరించారు. కో కో వాపంటలో దేశంలోని తొలి స్థానంలో ఉన్న చింతలపూడిలో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడానికి మరిన్ని నూతన వంగడాలు ప్రవేశపెట్టి అధిక ఓ దిగుబడులు సాధించడానికి ఎంత దోహదపడగలదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు.

# పిఆర్సీను వెంటనే ప్రకటించాలి

**--- ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేయాలి --- రిటైర్డ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దూబాకుల వెంకటేశ్వర్లు, యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) రిటైర్డ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిలా అధ్యక్ష, పధాన కార్యదరి,**




ఖమ్మం, ఆగస్టు 27, నేటి శుభోదయ ::: పిఆర్ సి కమిటీ నివేదికను వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 6 డిఏ లను విడుదల చేయాలని, ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులు వెంటనే చెల్లించాలని , జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నాను జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాకుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి), జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య , తాళ్లూరి వేణు మాట్లాడుతూ , పెన్షనర్స్ నుండి ఆరోగ్య కార్డుల కోసం గత మూడు నెలలుగా వేతనంలో 1.5 శాతం మినహాయిస్తున్నప్పటికీ ఇప్పటివరకు కార్డులు అందక చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, పిఆర్ సీను వెంటనే ప్రకటించాలని , పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే చెల్లించాలని వారు కోరారు.

అలాగే సెప్టెంబర్ 10 న హైదరాబాదులో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పెన్షనర్లు వేలాది గా పాల్గొనాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి వెంకటనారాయణ, బాధ్యులు పూర్ణచంద్రరావు, సీతారామయ్య, చల్లా శ్రీనివాసరావు, వేంకటపతి రాజు, కొండలరావు జిల్లాలోని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్ బాబు, ఎన్ సత్యనారాయణ, డి రమేష్, ఏం సత్యనారాయణ, జి ఆదినారాయణ, జి నాగేశ్వరరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు , చల్లా కృష్ణారావు, ఎం. జయశంకర్ , కేశవరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, ఆవుల నరసయ్య, రామ బ్రహ్మాచారి, ఫ్రాన్సిస్, పుల్లారావు, రంగారావు, వెంకటేశ్వరరావు, వేల సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు , పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే చెల్లించాలని వారు కోరారు.

అలాగే సెప్టెంబర్ 10 న హైదరాబాదులో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పెన్షనర్లు వేలాది గా పాల్గొనాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి వెంకటనారాయణ, బాధ్యులు పూర్ణచంద్రరావు, సీతారామయ్య, చల్లా శ్రీనివాసరావు, వేంకటపతి రాజు, కొండలరావు జిల్లాలోని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్ బాబు, ఎన్ సత్యనారాయణ, డి రమేష్, ఏం సత్యనారాయణ, జి ఆదినారాయణ, జి నాగేశ్వరరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు , చల్లా కృష్ణారావు, ఎం. జయశంకర్ , కేశవరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, ఆవుల నరసయ్య, రామ బ్రహ్మాచారి, ఫ్రాన్సిస్, పుల్లారావు, రంగారావు, వెంకటేశ్వరరావు, వేల సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్షనర్లు , పాల్గొన్నారు

# సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ






అనంతపురం బ్యూరో ఆగస్టు 27 నేటి శుభోదయ జెడ్పి సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో హిందూపురం ఎంపీ బికె. పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ ఐదేళ్ల జడ్పీ పాలనా కాలం ముగింపుపై ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి శ్రమించామన్నారు. ప్రజా ప్రతినిధులుగా స్వీకరించిన బాధ్యతను ఐదేళ్ల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజల సమస్యలను నిరంతరం సభ దృష్టికి తీసుకువస్తూ, వాటి పరిష్కారం కోసం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి విపత్తులు, తుఫానులు, వరదలు వంటి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగామన్నారు. సభలో నిరంతరం సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణం, పారిశుధ్యం, పశుసంవర్ధక రంగం మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, తాగునీటి కొరత, రైతుల సమస్యలు, ఎంపీడీవోల కొరత మరియు గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను సభ్యులందరూ సభ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేశారన్నారు. జెడ్పి పాలకమండలి ఐదేళ్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా, ఈ ప్రయాణంలో పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హిందూపురం ఎంపీ బికె. పార్థసారథి మాట్లాడుతూ ఆత్మకూరు – అనంతపురం రూరల్ పరిధిలో తాగునీటి పైప్లైన్ కోసం 90 కోట్లు మంజూరయ్యాయని, ప్రభుత్వం నిధులు ఇచ్చినా పనులు ఎందుకు పూర్తి చేయలేదని, ఎల్.నినో పరిస్థితుల వలన త్రాగునీటి సమస్య జఠిలంగా ఉందని, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల పనులు పూర్తి చేయడం లేదని, వెంటనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మడకశిర ప్రాంతం కరువు ప్రాంతం అని, మడకశిర, అమరాపురంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సంబంధిత ఎస్ఈలు డిఈలతో సమావేశం పెట్టుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. తమ కూటమి ప్రభుత్వానికి రైతులపై అవ్యాజమైన ప్రేమ ఉందని, 3800 కోట్లు ఖర్చు చేసి హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువను వెడల్పు చేసి నీరు తీసుకువచ్చామన్నారు. మల్యాల నుంచి కుప్పం వరకు త్రాగు, సాగునీరు అందిస్తున్నామన్నారు. ఎల్.నినో వల్ల తుంగభద్ర డ్యామ్ కు పూర్తిగా నీరు రాలేదని, ప్రభుత్వం వచ్చే నీటిని త్రాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. త్రాగునీటికి నిధుల కొరత రాకుండా చూసుకుంటామన్నారు. జిల్లాలో ఇరిగేషన్ లేని చోట పశుగ్రాసం కొరత వస్తుందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి పశుగ్రాసం కొరత రాకుండా చూడాలన్నారు. అనంతపురం జిల్లా నుంచి అధికారుల టీం కర్ణాటకలోని చెల్లికెర తాలూకాలో వెళ్లి విబిజిరాంజీ పథకం కింద పనులు పరిశీలించాలని, అక్కడ ఆ పనులను రైతులతో అనుసంధానం చేస్తే ఇక్కడ కూడా అలా చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పావగడ-మధుగిరి వరకు పనులు పూర్తిచేసి కళ్యాణదుర్గం నుంచి తుమకూరు వరకు తొందరలో రైలు తీసుకెళ్లేలా చూస్తామన్నారు. పెనుగొండ పరిధిలోని సాకర్లపల్లి వద్ద 29 కోట్ల రూపాయలతో రైల్వే బ్రిడ్జి మంజూరు చేశామని, పనులు మొదలయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గొప్ప అవకాశాన్ని తనకు కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. బడుగు బలహీన వర్గాల కుటుంబానికి చెందిన వడ్డెర ఆడబిడ్డనైన తనకు శాసన మండలికి వెళ్లేందుకు అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి, ఎంపీ పార్థసారథి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లుగా అనంతపురం అర్బన్ కు సంబంధించి త్రాగునీటి పైప్లైన్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, రూరల్ లో త్రాగునీటి సమస్య ఉందని, రెండేళ్ల నుంచి కాంట్రాక్టర్ సమస్య ఉందని, పనులను పూర్తి చేయాలన్నారు. రెండేళుగా పనులు చేయకున్నా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోలేదని.. ఆ కాంట్రాక్టర్లపై మీకు ఎందుకు అంత ప్రేమ అని అన్నారు. నాలుగు పంచాయతీలలో ఉన్న తాగు నీటి సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండేళ్లుగా పనులు చేయకున్నా.. ఎందుకు కాంట్రాక్టర్లను తొలగించలేదని, ఈ విషయంపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రెండేళ్లుగా ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆ కాంట్రాక్టర్లను తొలగించి కొత్తవారికి పనులు అప్పజెప్పి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సూపర్ ఎల్.నినో పరిస్థితులతో పైగా నీరు తీసుకువచ్చామని, ఈ ఏడాది వర్షాలు రావడంలేదని, అంత నీరు రావడంలేదని, త్రాగునీటి కోసం చెరువులను నింపుతామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హంద్రీనీవాకు ప్రత్యేక విధులు కేటాయించారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాతే విద్యా శాఖలో అనేక మార్పులు వచ్చాయని... ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పిల్లలు చేరుతున్నారన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తున్నారన్నారు. పెండింగ్ బిల్లులకు సంబంధించి ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, త్వరితగతిన నిధులు విడుదల చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు సాగునీటి నిర్వహణకు సంబంధించి యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల తక్షణ పరిష్కారం కోసం 9550480972 కంట్రోల్ రూమ్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో చిన్న చిన్న బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులను పంచాయతీ నిధులతోనే తక్షణమే పూర్తిచేస్తారని, మరింత నిధులు అవసరమైతే డెప్యూటీ ఎంపిడిఓ, ఆర్డబ్ల్యుఎస్ ఏఈఈ పర్యవేక్షణలో మండల పరిషత్ నిధులను వినియోగిస్తారన్నారు. మరమ్మతుల కోసం డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) నుండి 4 కోట్లు, అత్యవసర నిధుల కింద 48 లక్షలు, మరియు జిల్లా పరిషత్ నిధుల నుండి 60 లక్షల రూపాయలను కేటాయించామన్నారు. ఫిర్యాదులు వచ్చిన 24 గంటల్లోనే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డబ్ల్యుఎస్, సత్యసాయి తాగునీటి పథకాల సిబ్బందికి సంబంధించి గత 2-3 నెలల పెండింగ్ వేతనాలను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఆమోదంతో పూర్తిగా క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఎల్.నినో నేపథ్యంలో జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 40 నుండి 50 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. హెచ్.ఎల్.సి నుంచి నీటి కేటాయింపు గతంలో 25 టిఎంసిల వరకు ఉండగా, ఈ సంవత్సరం 'ప్రో-రాటా' పద్ధతిన కేవలం 16 టిఎంసిలు మాత్రమే కేటాయించారని, దీనివల్ల పీఏబీఆర్కి చేరుకునే నీరు 9 నుండి 10 టిఎంసిలకు మాత్రమే పరిమితమయ్యే అవకాశం ఉందన్నారు. త్రాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇస్తూ కేటాయించిన నీటిలో ఎక్కువ నీటిని అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని సుమారు 800 గ్రామాలకు తాగునీటి అవసరాల (సత్యసాయి, ఆర్డబ్ల్యూఎస్ జి బి సి కెనాల్ ద్వారా గుంతకల్లు మున్సిపాలిటీ) కొరకు భద్రపరచాల్సి ఉందన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి నీటి కేటాయింపులకు సంబంధించి రాష్ట్ర స్థాయి నుండి 4 టిఎంసిల నీరు కేటాయించినప్పటికీ, (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) మీటింగ్‌లో తుది నిర్ణయం రావాల్సి ఉందని, నిర్ణయం వెలువడిన అనంతరం అదనపు నీటి లభ్యతను బట్టి సాగునీటిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. రాబోయే కాలంలో ఎల్-నినో ప్రభావం మరో 1 నుండి ఒకటిన్నర సంవత్సరాల వరకు ఉండే అవకాశం ఉందని ఐఎండి (వాతావరణ శాఖ) హెచ్చరించిందని, ఎక్కువ నీటి వినియోగం అవసరమయ్యే వరి, మిర్చి వంటి పంటలను సాగు చేయవద్దని రైతులకు సూచించారు. రైతులు ఆరుతడి (×ణ) పంటలు మరియు వర్షాధార పంటలను మాత్రమే సాగు చేయాలని, పిఎండిఎస్ ద్వారా పెల్లటైజేషన్ పద్ధతులను పాటించాలని కోరారు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కనేకల్లు బాలుర గురుకుల పాఠశాలకు సంబంధించి వారం రోజుల్లోపు తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ సమస్యలను తెలియజేశారు. నార్పల జడ్పిటిసి నాగరత్నమ్మ మాట్లాడుతూ కొత్త పెన్షన్లు కెజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో మరుగుదొడ్లు, పారిశుద్ధ్య అనంతపురం రూరల్ కు 90 కోట్లతో పైప్ రు. వజ్రకరూరు జడ్పిటిసి మాట్లాడుతూ వజ్రకరూరులోని పలు వార్డులలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, కొనకొండ్ల, గుడిసెలపల్లిలో నీటి సమస్య చాలా ఉందని, అక్కడ బోర్లు వేస్తే ఉప్పునీరు పడుతుందని, నీరు ట్యాంకర్లతో ఇంతకుముందు సరఫరా చేసామని, అందుకు బిల్లులు ఇవ్వలేదన్నారు. మడకశిర జడ్పిటిసి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో ఐదు మండలాలలో శ్రీరామరెడ్డి పథకం కింద త్రాగునీరు రావడంలేదని, అక్కడ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఎవరు అందుబాటులో లేరన్నారు. పరిగి జెడ్పిటిసి మాట్లాడుతూ తమ మండలంలో పిఎబిఆర్ నీరు సరఫరా నిలిచిపోయిందని, అక్కడ విద్యుత్ అధికారులు పైప్లైన్ తీసేసారని, రిపేరు చేయించాలన్నారు. రొళ్ల జడ్పిటిసి మాట్లాడుతూ తమ మండలంలోని పలు పంచాయతీలలో తాగునీరు రావడంలేదని, సమస్య పరిష్కరించాలన్నారు. కదిరి జడ్పిటిసి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో పార్నపల్లి నుంచి సత్యసాయి నీరు రావడంలేదని, గాండ్లపెంట, ఎన్పికుంటలో కరువు పరిస్థితి ఉందని, పైప్ లైన్ లలో నీరు వచ్చేలా చూడాలన్నారు. కనగానపల్లి జడ్పిటిసి మాట్లాడుతూ సత్యసాయి వాటర్ స్కీం కింద నీరు ఎప్పుడు వస్తాయో తెలియదని, మండలానికి నీరు ఇవ్వాలన్నారు. కనేకల్ జడ్పిటిసి మాట్లాడుతూ కనేకల్ చెరువుకు హెచ్.ఎల్.సి నీరు వచ్చిందని, కిందకు వదలడం లేదని, రైతులు నారు పోసుకున్నారని, అది ఎండిపోతుందని, పంటలకు నీరిచ్చేలా చూడాలన్నారు. ఎల్లనూరు జడ్పిటిసి మాట్లాడుతూ గండికోట నుంచి మండలంలో 4 చెరువులను నింపడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేపాక్షి జెడ్పిటిసి మాట్లాడుతూ ఎల్.నినో ప్రభావంతో పశుగ్రాసనం కొరత వచ్చిందని, ఉచితంగా పశుగ్రాసం, అదనంగా దాణా సబ్సిడీతో ఇవ్వాలన్నారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ మూగజీవాలు చనిపోయినప్పుడు వాటికి ఇన్సూరెన్స్ ఇవ్వడం లేదని, ఉపాధి పనులను కొండలు, గుట్టలలో చేస్తున్నారని, రైతులకు అనుసంధానం చేయాలన్నారు. కదిరి జడ్పిటిసి మాట్లాడుతూ సత్యసాయి నీటిని మెటుకుపల్లి గ్రామానికి ఆపేశారని, వెంటనే ఇవ్వాలని కోరారు. కళ్యాణదుర్గం జడ్పిటిసి మాట్లాడుతూ సెట్టూరులో గోడ కూలి ఎస్సీ విద్యార్థి చనిపోయారని, మరొకరు గాయపడ్డారని, చనిపోయిన విద్యార్థికి ఐదు లక్షలు ఇచ్చారని, వారి కుటుంబానికి ఒక ఉద్యోగం, 50 లక్షలు ఇవ్వాలని కోరారు. సెట్టూరు ఎస్సీ గామాలకు తాగునీటి అవసరాల (సత్యసాయి, ఆర్డబ్ల్యూఎస్ జి బి సి కెనాల్ ద్వారా గుంతకల్లు మున్సిపాలిటీ) కొరకు భద్రపరచాల్సి ఉందన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి నీటి కేటాయింపులకు సంబంధించి రాష్ట్ర స్థాయి నుండి 4 టిఎంసిల నీరు కేటాయించినప్పటికీ, (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) మీటింగ్‌లో తుది నిర్ణయం రావాల్సి ఉందని, నిర్ణయం వెలువడిన అనంతరం అదనపు నీటి లభ్యతను బట్టి సాగునీటిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. రాబోయే కాలంలో ఎల్-నినో ప్రభావం మరో 1 నుండి ఒకటిన్నర సంవత్సరాల వరకు ఉండే అవకాశం ఉందని ఐఎండి (వాతావరణ శాఖ) హెచ్చరించిందని, ఎక్కువ నీటి వినియోగం అవసరమయ్యే వరి, మిర్చి వంటి పంటలను సాగు చేయవద్దని రైతులకు సూచించారు. రైతులు ఆరుతడి (×ణ) పంటలు మరియు వర్షాధార పంటలను మాత్రమే సాగు చేయాలని, పిఎండిఎస్ ద్వారా పెల్లటైజేషన్ పద్ధతులను పాటించాలని కోరారు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కనేకల్లు బాలుర గురుకుల పాఠశాలకు సంబంధించిహాస్టల్లో 16 మరుగుదొడ్లు నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్నాయని, వాటికి ప్రారంభించాలన్నారు. పెనుగొండ, సాకర్లపల్లి క్రాసింగ్ వద్ద రైల్వే బ్రిడ్జి వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలా పలువురు సభ్యులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి, ఈ విషయంపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రెండేళ్లుగా ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలన్నారు. వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

